జగనన్నే మన భవిష్యత్

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు
- కనమర్లపూడిలో బృహత్తర కార్యక్రమం ఆరంభం



మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న బొల్లా బ్రహ్మనాయుడు

శావల్యాపురం: జగనన్నే మన భవిష్యత్ జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పిలుపు నిచ్చారు. నియోజకవర్గ స్థాయిలో మండలంలోని కనమర్లపూడి గ్రామంలో జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభోత్సవం శుక్రవారం చేశారు. తొలుత గ్రామంలోని వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఎస్సీ కాలనీలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి సుపరిపాలన ప్రతి ఒక్క ఇంటికి తీసుకెళ్లి ప్రచారం చేసే బాధ్యత గృహ సారథులు, వలంటీర్లుతో పాటు ప్రజాప్రతినిధులు కీలకపాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాల వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకోవాలన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. గత టీడీపీ పాలనపై ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పాలన మార్పు విధానాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజామద్దతు పుస్తకంలోని ప్రశ్నలను అడిగి ప్రజా అభిప్రాయాలను తెలుసుకుని నమోదు చేయాలన్నారు. మద్దతు తెలిపిన వారి ఇంటి గోడపై మొబైల్‌పై సిక్కర్లు అంటించాలన్నారు. సెల్ నంబరు 8296082960 మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది పార్టీ సైనికులు ఒక కోటి 60 లక్షల కుటుంబాలను నేరుగా కలిసే ఈ బృహత్తర కార్యక్రమం ఈనెల 20 లోగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తన్నీరు జ్యోతి, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, మండల వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటరు బోడెపూడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఎంపీటీసీలు ముట్లూరి మరియమ్మ, పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, వైస్సార్‌సీసీ నాయకులు తన్నీరు అంకారావు, దారా మోష, పచ్చవ శ్రీనివాసరావు, లింగారావు, శ్రీహరి, ముండ్రు సాంబశివరావు, దావులూరి శ్రీను, గుర్రం గోవిందరాజులు, పోట్ల హనుమంతరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న సారథ్యంలోనే మంచి భవిష్యత్

- ప్రజలకు ప్రభుత్వం జవాబు దారీగా ఉండాలన్నదే సీఎం జగన్ ధ్యేయం
- ఐదో వార్డు క్రిస్టియన్‌పాలెంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



క్రిస్టియన్‌పాలెంలో జగనన్నే మా భవిష్యత్‌పై ఓ మహిళ అభిప్రాయం తీసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి భవిష్యత్‌కు మంచి మార్గం చూపిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఐదో వార్డు సచివాలయ పరిధిలోని క్రిస్టియన్ పాలెంలో నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానిక వైస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లుతో కలిసి ఇంటింటికీ వెళ్లి గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన మోసాన్ని వివరించి, ప్రస్తుత తమ ప్రభుత్వంలో ప్రజలు లబ్ధి పొందుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. వారిని ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను సేకరించారు. వారి సమస్యలు తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పాలనకు, చంద్రబాబునాయుడు మోసాల పాలనకు గల తేడాను ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకే ప్రతి గడపకు వెళ్తున్నామని చెప్పారు. గతంలో జన్మభూమి కమిటీలు ప్రజలను జలగల్లా పీడించాయి, నేడు మా ప్రభుత్వంలో వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి మంచి చేస్తూ లబ్ధి అందిస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల మంది గృహ సారథులు ఈ రోజు 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఒక యజ్ఞంలా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. నియోజకర్గంలో సుమారుగా 4,500మంది ఈ కార్యక్రమంలోపాల్గొంటున్నారన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 98 శాతం సీఎం జగన్ అమలు చేసి ప్రజలలో నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా నిత్యం మోసాలు చేస్తూ కాలం గడిపాడని, అందుకే ప్రజలు 'నిన్ను నమ్మం బాబు' అని తరిమేశారన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసిందని, ఆ నమ్మకంతోనే మళ్లీ సగర్వంగా ప్రజల ముందుకు వెళ్తున్నామని, మంచి చేశామని ప్రజలు నమ్మితే మళ్లీ ఆశీర్వదిస్తారన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, రెండేళ్లు కరోనా రూపంలో వృథా అయిన మిగిలిన రెండు సంవత్సరాల్లోనే గర్వించదగ్గ స్థాయిలో పని చేశామన్నారు. తొలుత వార్డుకు వచ్చిన ఎమ్మెల్యే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాస్టర్ ఎలీషా గృహానికి వెళ్లి ఆయన నుంచి ఆశీర్వచనాలు స్వీకరించి ఆయన అభిప్రాయం స్వీకరించారు. కొన్ని గృహాలకు స్వయంగా జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌లను అంటించారు. కార్యక్రమంలో పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు పి.శివారెడ్డి, జిల్లా కార్యదర్శి కందుల ఎజ్రా, ఎస్సీ సెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మల్లెల అశోక్, టౌన్ బాప్టిస్టు చర్చి కమిటీ అధ్యక్షుడు పంగులూరి విజయకుమార్, మైలేరి మార్కు, దేవదానం, కుక్కల పాలు, యాకోబు, కంచర్ల విజయలక్ష్మి, ద్వారక పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైతుభరోసా పథకానికి దరఖాస్తులు స్వీకరణ

శావల్యాపురం: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతన రైతులు రైతుభరోసా పథకం అర్హత పొందడానికి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి (ఏవో) రామినేని రామారావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నూతనంగా రైతులు పొలాలు కొనుగోలు చేసిన వెబ్ ల్యాండ్‌లో నమోదైన వారసత్వం పొందిన వారందరు నూతనంగా దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందన్నారు. ఆధార్, పొలం పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా నంబరు జిరాక్స్‌లతో పాటు మరిన్ని వివరాల కోసం సమీపంలోని రైతుభరోసా కేంద్రాల్లోని వీఏఏలను సంప్రదించాలన్నారు.

కేంద్రీయ విద్యాలయ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నాదెండ్ల: గణపవరం సీఆర్ కళాశాల ఆవరణలోని కేంద్రీయ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి మొదటి తరగతిలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.విజయ్‌కుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 17వ తేదీలోగా చేసుకోవాలన్నారు. మొత్తం 40 సీట్లకు గాను బీపీఎల్ 10, ఎస్సీ 6, ఎస్టీ 3, ఓబీసీ 11, పీహెచ్‌సీ 3, అదర్స్ 7 కేటాయింపు ఉంటాయన్నారు. ఏప్రిల్ 30న కంప్యూటర్ లాటరీ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. 2-9 తరగతుల వరకూ ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఈ నెల 12లోగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలని కోరారు. అయితే కేవలం 3,8 తరగతులు మాత్రమే ఖాళీగా ఉన్నాయన్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నరసరావుపేట ఈస్ట్: విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న సత్తెనపల్లి సుగాలికాలనీ జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎ.శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాల విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయ సిబ్బందితోనూ శ్రీనివాసరెడ్డి అనుచితంగా ప్రవర్తిస్తుండటంతో తల్లిదండ్రులు, సిబ్బంది ఉన్నతాధికారులకు గతంలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణాధికారిగా నియమించబడిన నరసరావుపేట ఎంఈఓ నివేదిక ఆధారంగా శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

98 శాతం పింఛన్ల పంపిణీ

నాదెండ్ల: మండలంలో వైఎస్సార్ పెన్షన్ కానుక-సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ శుక్రవారంతో ముగిసింది. చివరిరోజు నాటికి 98 శాతం పూర్తయింది. మండల పరిధిలో 9314 పింఛన్లకు గాను రూ.2,56,84,000లు పంపిణీ చేయాల్సి ఉంది. బుధవారం ఉదయాన్నే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్ము పంపిణీ చేశారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు.


కొచ్చెర్లలో ఫ్లెక్సీల తొలగింపు

ఈపూరు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాలల్లో ఫ్లెక్సీలను తొలగిస్తున్నట్లు ఈపూరు ఎస్సై వెంకట్రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో పలు పార్టీకు చెందిన ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బందితో తొలగించారు. గ్రామంలో జనసేన, టీడీపీ కార్యకర్తలు సెంటరులోకి వచ్చి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినా తొలగిస్తామని ఎస్సై తెలిపారు. పోలీసులకు సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాదెండ్ల: నాదెండ్ల విద్యుత్‌సబ్ స్టేషన్ పరిధిలో తూబాడు ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆ శాఖ డీఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. నాదెండ్ల మండల పరిధిలోని తూబాడు, సంకురాత్రిపాడు, జంగాలపల్లె, చిరుమామిళ్ళ గ్రామాల్లో గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయానికి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

జుమ్మా ముబారక్ భాయ్..



యడ్లపాడు: ముస్లింలకు శుక్రవారం ఎంతో పవిత్రమైందిగా భావిస్తారు. ఇస్లాం ధర్మశాస్త్ర ప్రకారంగా చూస్తే పండుగరోజే. అయితే రంజాన్ మాసంలో వచ్చే శుక్రవారం అంటే అంతకంటే గొప్పదినాలు ఏముంటాయని వారి భావన. గత నెల 24వ తేదీన ముస్లింలు రంజాన్ ఉపదీక్షలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పక్షం రోజులు అల్లాహ్ ఆరాధనలో దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. అందులోనూ వివిధ కారణాలతో నెలరోజులు ఉపవాస దీక్షలు ఉండలేని వారు పక్షం రోజుల నుంచి ప్రారంభిస్తారు. రంజాన్ నెల ప్రారంభం, అలాగే నెలరోజులు, పక్షం రోజులు ఉపవాసాలు ఉండే అన్ని దినాలు శుక్రవారం రావడం అనంత కారుణ్యమూర్తి అల్లాహ్ తమకు ప్రసాదించిన పుణ్యదినాలుగా ముస్లింలు భావిస్తున్నారు. దీంతో శుక్రవారం అన్ని మసీదులు భక్తులతో నిండిపోయాయి.

వేర్వేరు గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగనన్న'



పేరూరుపాడులో గడపగడపలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వలంటీర్లు



స్టిక్కర్‌లను అంటిస్తున్న నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్‌లు

బొల్లాపల్లి: మా నమ్మకం నువ్వే జగనన్న, జగనన్నే మా భవిష్యత్‌లో భాగంగా మండలంలోని పేరూరుపాడు, బొల్లాపల్లి, వడ్డెంగుంట, రేమిడిచర్ల, వెల్లటూరు, నాయుడుపాలెం కనుమచెరువు వారం గడపగడపకు కార్యక్రమం ప్రారంభించారు. ఆయా సచివాలయాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,వలంటీర్లుతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో లబ్ధిదారులకు అందిన సంక్షేమ ప్రగతి లబ్ధి పొందిన వివరాలు ప్రతి గడపకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఆయా కన్వీనర్ల సారథ్యంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు గురించి, పొందిన లబ్ధిగురించి వివరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనరు మట్టి రాజయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం వర్తించిందని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల్లో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి గడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగనన్న పూర్తి చేస్తామని, లబ్ధిపొందిన వివరాలు అందజేస్తామని అన్నారు.వైఎస్సార్ సీపీ పాలనలో సంక్షేమం వర్ధిల్లిందని, ఆర్థిక వెసులుబాటు కల్పించడమైందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రొంపిచర్లలో....

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం మానమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తున్నారు. వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటున్నారు. జగనన్నా పరిపాలన బాగుందా లేదా అని అడుతున్నారు. మండల కేంద్రమైన రొంపిచర్లలోని శివాలయంకాలనీ, బీసీ కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ గాదె రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, నాయకులు గెల్లి చిన కోటిరెడ్డి, చపారపు సంజీవరెడ్డి, పమ్మి గురవారెడ్డి, పడాల వీరారెడ్డి, మానుకొండ వాసుదేవరెడ్డి, పడాల హనిమిరెడ్డి ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

వార్డుల్లో.....

నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జగనన్నే మా భవిష్యత్..నీవే మా నమ్మకం జగనన్న కార్యక్రమం శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పట్టణంలోని ఐదో వార్డు క్రిస్టియన్‌పాలెంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రారంభించగా, 33వార్డుల్లోని వార్డు ఇన్‌చార్జీలు, మాజీ కౌన్సిలర్లు వలంటీర్లు, గృహసారధులతో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమపథకాలు, ప్రస్తుత ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను గురించి వివరించారు. ఐదు ప్రశ్నలను సంధించి వారి నుంచి సమాధానాలను రాబట్టారు. ఇంటింటికి జగనన్నే మా భవిష్యత్ అంటూ స్టిక్కర్లను అంటించటంతో పాటు గృహవాసులకు కరపత్రాలు, పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహం పాల్గొనటంతో వార్డుల్లో సందడి వాతావరణం నెలకొంది.

రోడ్డుప్రమాదంలో ఇరువురికి గాయాలు

వినుకొండ (నూజెండ్ల): రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులకు గాయాలైన సంఘటన వినుకొండ రూరల్ మండలం శివాపురం గుంటూరు కర్నూలు జాతీయ రహదారి.పై శుక్రవారం తెల్లవారుఝామున జరిగింది. పోలీలసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన పసుమర్తి గాంధీ కుటుంబ సభ్యులు పద్మ, ఏడుకొండలు ఇన్నోవా వాహనంలో శ్రీశైలం వెళుతుండగా మార్గమధ్యంలో లారీ టైరు పంచర్ కావటంతో అదుపు తప్పి ఇన్నోవా ఢీకొట్టింది ఈప్రమాదంలో ఏడుకొండలు, గాంధీలకు గాయాలైయ్యాయి. గాయపడిన వారిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

10న యడ్లపాడులో వార్షికోత్సవం

యడ్లపాడు: స్థానిక మెయిన్ బజార్‌లో వేంచేసి ఉన్న శ్రీప్రపత్తి ఆంజనేయస్వామి ఏడో వార్షికోత్సవం ఈనెల పదో తేదీన నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ట్రజరర్ మద్దుల రమణారావు, కె.వెంకట సీతారామంజనేయులు తెలిపారు. సోమవారం ఉదయం ఆరు గంటల నుంచే ఆలయంలో వార్షిక వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, పలు రకాల ప్రసాదాల వితరణ ఉంటుందన్నారు. వేడుకలకు హాజరైన భక్తులకు మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదాన కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కార్యక్రమాలను తిలకించి వారి కృపకు పాత్రులు కావల్సిందిగా కోరారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు మద్దుల శ్రీనివాసరావు, దేసు ఆంజనేయులు, బచ్చు నాగేశ్వరరావు చీమకుర్తి నాగ మల్లేశ్వరరావు, సన్నిశెట్టి సురేష్, మద్దుల మణి చరణ్, సున్నా సాయికృష్ణ, పోతుగంటి పవన్, చైతన్య, కొల్లా సుబ్బారావు, చుక్కా ఆంజనేయులు ఉన్నారు.

ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన న్యాయవాదులు

వినుకొండ టౌన్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఏ. తౌషిద్ హూస్సేన్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలోని వార్డులను పరిశీలించి, ప్రసూతి వార్డులోనున్న బాలింతల క్షేమ సమాచారాన్ని, రోగులకు అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వైద్యులు శ్రీనివాసరెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి కొత్త హనుమంతరావు, కోశాధికారి కాకాని నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు ఎంఎస్ ప్రసాద్, నీలం శేఖర్ బాబు, ఎలీషా, అశోక్‌బాబు, సురేష్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మసీదుల అభివృద్ధికి సహాయం చేస్తా

నరసరావుపేట: రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని బరంపేట మదీనా మసీద్ కమిటీ ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు శుక్రవారం సాయంత్రం మసీదులో నిర్వహించిన నమాజ్, ఇఫ్తార్ విందులో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ మసీద్ అభివృద్ధికి రూ.2లక్షలు అందజేస్తానని, ఇప్పటికే పట్టణంలోని పలు మసీదులకు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో షేక్ ఆషాబేగం ఖాజావలి మాస్టారు పాల్గొన్నారు.

రొంపిచర్లలో ఆటోను ఢీకొన్న లారీ

- ఆటో డ్రైవర్ మృతి



ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ విజయభాస్కర్

రొంపిచర్ల: రోడ్డు దాటుతున్న ఆటోని వేగంగా వెళ్తున్న లారీ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన నార్కెట్‌పల్లిలో అద్దంకి రహదారిపై రొంపిచర్ల చెక్‌పోస్ట్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొనకంచి వారిపాలెం గ్రామానికి చెందిన మందపాటి ఏసోబు (23) నరసరావుపేట నుంచి కొనకంచివారిపాలెంకు ఆటోలో వెళ్తున్నాడు. అయితే స్థానిక చెక్‌పోస్టు వద్ద గల హైవే రోడ్డును క్రాస్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి ఒంగోలు వైపుకు దానిమ్మకాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఏసోబు అక్కడికక్కడే మృతి చెందాడు. లారీలోని దానిమ్మకాయలు చెల్లాచెదురుగా పడిపోయాయి. సంఘటన జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారీ అయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ బాబు తెలిపారు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ...

ప్రమాదం జరిగిన స్థలాన్ని శుక్రవారం డీఎస్పీ కె. విజయభాస్కర్ సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో హైవే రోడ్డు పరిధిలో గల అన్నవరప్పాడు, సుబ్బయ్యపాలెం జంక్షన్, సంతగుడిపాడు, మర్రిచెట్టుపాలెం, విప్పర్ల గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించి సూచనలు చేశారు. బారికేడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజు పోలీసులు పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. డీఎస్పీ విజయభాస్కర్ వెంట రూరల్ సీఐ వై. భక్తవత్సలరెడ్డి, ఎస్ఐ సిహెచ్. సురేష్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు ప్రభువు త్యాగం గొప్పది



చిలకలూరిపేటలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు



నరసరావుపేట టౌన్ బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలలో పాల్గొన్న విశ్వాసులు



నాదెండ్లలో పాల్గొన్న భక్తులు

చిలకలూరిపేటటౌన్: మనషుల పాపాల కోసం శిలువ మరణం పొందిన రోజును గుడ్ ఫ్రైడేగా పాటిస్తారని పాస్టర్ ఎస్ క్రిస్టర్ చెప్పారు. పట్టణంలోని పురుషోత్తమపట్నం బైపాస్ రోడ్డులో ఉన్న ఏసుక్రీస్తు దివ్యశాంతి నిలయంలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి అందించిన సందేశాలను, ఆయన ప్రవచించిన బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.

నరసరావుపేటలో ప్రత్యేక ప్రార్థనలు

నరసరావుపేట ఈస్ట్: ప్రపంచానికి క్షమాగుణాన్ని అందించిన మహనీయుడు క్రీస్తు ఏసు అని పలువురు సంఘకాపరులు తెలిపారు. పట్టణంలోని క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని బాప్టిస్ట్ చర్చి, పరిశుద్ధ పాల్ చర్చి, లూథరన్ చర్చి తదితర క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

నాదెండ్లలో..

నాదెండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే ఘనంగా నిర్వహించారు. ఆయా చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే విశిష్టతను వివరించారు. గణపవరం హెబ్రోను ప్రార్థనా మందిరంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఫాస్టర్ ఎడ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, దయ ఏసుక్రీస్తు బోధించారని చెప్పారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజానికి తోడ్పడాలని పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లోని చర్చిలకు విద్యుత్ దీపాలంకరణ చేశారు.

బొల్లాపల్లిలో....

బొల్లాపల్లి: మానవాళి మనుగడ కోసం ఏసు ప్రభువు మరణం పొందాడని రెడ్డిపాలెం పునీత ఫ్రాన్సిస్ శౌరివారి చర్చి రెవ ఫాదర్ కె.శేఖర్, ఎస్.సతీష్‌లు అన్నారు. పవిత్ర శుక్రవారం ను పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రార్థనలు చేశారు.

యడ్లపాడులో..

యడ్లపాడు: మానవదేహం నిత్యం శుభ్రం చేసుకున్న మాదిరిగానే అతని ఆత్మను కూడా పరిశుభ్రం చేసుకున్నప్పుడే పరలోక రాజ్యం సిద్ధిస్తుందని తిమ్మాపురం గ్రామంలోని లూథరన్ చర్చి పాస్టర్ గేరా ఆనంద ప్రతాప్ చెప్పారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడేను పరస్కరించుకుని మండలంలోని పలు చర్చీల్లో సిలువ శ్రమల రోజులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

శావల్యాపురంలో...


శావల్యాపురం: మండలంలోని అన్నీ ప్రార్థన మందిరాల్లో గుడ్‌ఫ్రైడ్ వేడుకలు క్రైస్తవులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రార్థన మందిరంలో మత బోధకులు సీహెచ్ యేహెజ్కేలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కస్తూరి యేహెజ్కేలు, రాక్‌ప్రశాంత్, నిశాంత్, పద్మనాభుని కోటేశ్వరరావు, సోమేపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల గురవయ్య పాల్గొన్నారు.

వినుకొండలో...


వినుకొండ (నూజెండ్ల): పట్టణంలోని ఇమ్మానియేలు తెలుగు బాప్టిస్టు చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్ పిలిప్ దైవ సందేశం వినిపించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చి సంఘం అధ్యక్షులు సాల్మన్‌జు, సెక్రటరీ శ్యామ్యూల్, ట్రెజరర్ డానియేల్ తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




బొల్లాపల్లి రెడ్డిపాలెంలో జరిగిన శిలువ ఊరేగింపులో...



తిమ్మాపురంలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు



శావల్యాపురంలో ప్రసంగిస్తున్న యేహెజ్కేలు



వినుకొండ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు